భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 23 అక్టోబర్ 2026 పేజీలు : 8

ఆదిలాబాద్ కాంగ్రెస్‌కు బిగ్ షాక్





మాజీ డిసిసి అధ్యక్షుడు భార్గవ దేశ్ పాండే బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం

ముహూర్తం ఫిక్స్....?ఈ నెల 30న భారీ కార్యకర్త లతో బిఆర్ఎస్‌లో చేరిక..?

కేటీఆర్ లేదా హరీష్ రావుల సమక్షంలో చేరేందుకు ఏర్పాట్లు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



ఎల్ నినో ప్రభావం పొంచి ఉంది జాగ్రత్తలు పాటించండి

మాజీ ఎంపి సోయం బాపూ రావు

డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్,

బోరిగామలో పలు అభివృద్ధిపనులకు భూమి పూజ



ఆదిలాబాద్ కాంగ్రెస్ కు భిగ్ షాక్

మాజీ డిసిసి అధ్యక్షుడు భార్గవ దేశ్ పాండే బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం

ముహూర్తం ఫిక్స్....?ఈ నెల 30న భారీ కార్యకర్త లతో బిఆర్ఎస్‌లో చేరిక..?

కేటీఆర్ లేదా హరీష్ రావుల సమక్షంలో చేరేందుకు ఏర్పాట్లు





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి)వర్గ విభేదాలతో సతమత మవుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి మరో భిగ్ షాక్ తగల నుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలతో అనుకున్నంత పట్టు సాదించలేక పోతుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి పట్టును సాధించడానికి అనేక ప్రయత్నా లు చేస్తోంది. అయినప్పటికీ వర్గ విభేదాల తో పట్టును సాధించలేక పో తుంది. వర్గవిభేదాల వల్ల పార్టీ పట్టు పక్కన పెడితే మరింత కుంగి పోతుంది. అధిష్టానం పట్ల విసుగులో ఉన్న అనేక మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇతర మార్గాలను ఎంచుకుం టున్నారు. పక్కదారి పట్టేం దుకు సిద్ధమవుతున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి అనేక మంది జై కొట్టే బదులు ఆ పార్టీ నుంచి బయటకు వెల్లే ప్రతిపాదనలు సిద్ధం చేసు కుంటున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేప ట్టినప్పటి నుంచి ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంచి పట్టుసాధిస్తుందని ఊహిస్తూవచ్చారు. ఆ ఊహాగానాలు, ఆ ఊహించిన విధానాలు తలకిందు లవు తున్నాయి. అధికారంలో ఉండడంతో పార్టీ మరిం త పటిష్టమవుతుందని సీనియర్ నేతలు భావించారు.ఈ తరుణం లో పట్టు సాధించడం దేవుడెరుగు కానీ మరింత అట్టడుగుకు వెళు తుంది. పార్టీ అధిష్టానం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ అనేకమంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇ తర పార్టీల వైపు మొగ్గుచూ పుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో మిశ్రమ ఫలితాలు వస్తాయని భావిం చినప్పటికీ ఆ ఫలితాలు సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం పశ్చిమమున ఒకటి, తూర్పున మూడు సీట్లు మాత్రమే సాధించగలి గింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం నాలుగు అ సెంబ్లీ స్థానాలు మాత్రమే ద క్కించుకుంది. ఏ మాత్రం ప ట్టులేని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక పార్లమెంట్ స్థానంతో పాటు నాలుగు అసెం బ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరింత పట్టు సాధించడానికి అనేక ప్రయత్నాలు జరుపుతోంది. అయినప్పటికీ ఆ పార్టీ అంతగా పట్టు సాధించలే కపోతోంది. ఉమ్మడి అదిలా బాద్ జిల్లాలో వర్గ విభేదాల వల్ల ఆ పార్టీ అనుకున్న స్థాయికి ఎదగలేక పోతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్టు ఇవ్వలేదని కొందరు సీనియర్ నాయకులు పార్టీకి ఎదురు తిరిగి రెబల్స్‌గా రంగంలోకి దిగారు. ఈ రెబల్సే పార్టీని దెబ్బతీశారని భావించిన అధిష్టానం వారిని పార్టీ నుంచి సస్పెండ్ చే సింది. అయినప్పటికీ కొందరు ఆ పార్టీని నమ్ముకుని ఏ పార్టీలో చేరకుండా ఉండిపోయారు. ఆదిలాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చై ర్మన్, దివంగత మాజీ మంత్రి రామ చంద్రారెడ్డి సన్నిహి తుడు సంజీవరెడ్డి,మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ డి సిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్‌లు పార్టీనంచి సస్పెండ్ అయిన ప్పటికీ ఆ పార్టీకి పై నమ్మకంతో ఏ పార్టీలో చేరకుండా మౌనంగా ఉండిపోయారు. పార్టీ సస్పెండ్ చేసినప్పటికీ వారు కాంగ్రెస్ పార్టీ వైపే మొ గ్గు చూపుతూ వచ్చారు. చివరికి గత సర్పంచ్ లఎ న్నిక ల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని తిరిగి పా ర్టీలోకి చేర్చుకుంది. అయిన ప్పటికీ వర్గ విభేదాలు చాప కింద నీరులా మరింత పెరు గుతూ వచ్చాయి కానీ ఏ మాత్రం తగ్గలేదు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రెండు, మూడు కార్యక్రమాల లో ఆ పార్టీ నేతల వర్గ విభేదాలు రచ్చకె క్కాయి. బాహాబాయికిది గారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆదిలాబాద్ అసెంబ్లీ నియో జకవర్గం నుంచి రెబల్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సీనియర్ నాయకుడు మాజీ డిసిసి అధ్యక్షుడు భా ర్గవ్ దేశ్ పాండే ను సైతం పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. భార్గవ దేశ్ పాండే గతంలో పలుసార్లు ఆదిలా బాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓట మిపాలయ్యారు. గత 23లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టికెట్టు దక్కక పోవడం వల్ల ఆయ న రెబల్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. పార్టీ అధిష్టానం హెచ్చరికలు జారీ చేసినా, బుజ్జగించినప్పటికీ ఖాతరు చేయకుండా ఆయన ఎన్నికల బరిలోనే ఉండిపోయారు. చివరికి ఓటమి పాలైన ప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీకి దూరంగానే ఉంటూ వచ్చారు. ఆయనతోపాటు సస్పెండ్ అయిన మరి కొంత మంది సీనియర్ నాయకుల ను మాత్రం పార్టీ అధిష్టానం తిరిగి పార్టీలో కి చేర్చుకున్న ప్పటికీ భార్గవ్ దేశ్పాండేని మాత్రం పార్టీలో కి తీసుకోలే కపోయింది. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంతగా ఇష్టపడ లేక పోయారు. పార్టీ అధిష్టానం నేతలు పలువురు బుజ్జగించినప్పటికీ ఆయన ఏమాత్రం ముం దుకు రాలేదు.చివరికి బిఆర్ ఎస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారు. అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్నతో మంతనాలు జరిపి బి ఆర్ ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధ మయ్యారు. ఇటీవల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్‌ను కూడా కలిసినట్లు తెలు స్తోంది. ఆదిలాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు చురు కుగా జరుపుతున్నట్లు తెలు స్తోంది. ఈ నెల 30న ము హూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ లో దాదాపు 3,000 మంది తో భారీ బహిరంగ సభ ని ర్వహించి అందరి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చు కోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆదిలాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు తెలంగాణ రా ష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షు డు కేటీఆర్, లేదా ప్రముఖ నేత హరీష్ రావు సమక్షంలో భార్గవదేశ్ పాండే బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధ మైనట్లు తెలుస్తోంది.

తెలంగాణ భవన్‌లో కొమురం భీమ్,పండుగ సాయన్న జయంతి

నివాళులర్పించిన ఖానాపూర్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్



ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదివాసీ యోధుడు కొమురం భీమ్, బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇతర పార్టీ నేతలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొని, మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అన్యాయంపై పోరాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం వారు చేసిన పోరాటం చిరస్మరణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఇతర బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత..

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): ప్రజా సౌకర్యమే ప్రథమ ప్రాధా న్యత.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గురువారం పరిశీలించారు. బ్రిడ్జి పనులు జరుగుతున్న సమయం లో ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ, నిర్మాణ పనుల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్కల దాడిలో తీవ్రంగా గాయాలైన పేద బాలుడికి ఆర్థిక సహాయం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) ప్రబుద్ధ నగర్ కాలనీకి చెందిన దళిత పేద కుటుంబం వారిది. రోజు వారి కూలి పనులు చేసుకొనే గైక్వాడ్ సచిన్, సంజనల కుమారుడు సంఘర్ష్ వీధి కుక్కల దాడి లో తీవ్ర గాయాల పాలు కా వడం తో ఈ విషయాలు వా ట్సాప్ గ్రూపులో రావడం చూసి చలించి పోయిన మా నవతా వాది, పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్ చెల్లించి ఆ బా లుడిని ఆదు కోవడానికి ముందుకు వచ్చాడు. ఇంద్ర వెల్లి మండలం అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు సొన్ కాంబ్లె జితేందర్ తో చ ర్చించి టీపీసీసీ ఎస్సీ డిపా ర్ట్మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ సంగర్ష్ ను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆసు పత్రికి తరలించేందుకు రూ. పదివేలు ఆర్థిక సహాయం అందించారు వీధి కుక్కలను ఈ ప్రాతం నుండి తరిలించేలా జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి జిల్లా ఇంచార్జి మంత్రి కి సమాచారం ఇచ్చి విధి కు క్కలను వేరే ప్రదేశానికి తీసు కొని వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని సమాచారం



అందిస్తాను అని దుర్గం శేఖర్ తెలిపారు. అనంతరం తల్లితండ్రులు, కుటుంబ స భ్యులు, కాలనీ వాసులు, టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడి యా కోఆర్డినేటర్ మేకల జి తేందర్, అంబేద్కర్ అసోసి యేషన్ అధ్యక్షుడు సొన్ కాంబ్లె జితేందర్, మాజీ అధ్యక్షుడు మనోహర్, డిసిసి కార్యదర్శి మసూద్ భాయ్ ఉత్తం సూర్య వంశీ,మాధస్తు మహేందర్, ఆడే రఘు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





ఎల్ నినో ప్రభావం పొంచి ఉంది జాగ్రత్తలు పాటించం డి

మాజీ ఎంపి సోయం బాపూ రావు

డిసిసి అధ్యక్షుడు నరేష్ జా దవ్,

బోరిగామలో పలు అభివృ ద్ధిపనులకు భూమి పూజ

ఇచ్చోడ, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) మారుమూల గ్రామీణ ప్రాం తాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, మారుమూల గ్రామాల అభివృద్ధే కాంగ్రె స్ ప్రభుత్వ లక్ష్యం అని మా జీ ఎంపీ సోయం బాపూరా వు, డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. ఆదిలాబా ద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని బోరిగామ గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అ ధ్యక్షులు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూ రావు భూమిపూజ చేశారు. గ్రామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న డా.నరేష్ జాదవ్,మా జీ ఎంపీ సోయం బాపూ రావులకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగ తం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించి త మ అభిమానాన్ని చాటుకు న్నారు. గ్రామంలో చేపట్ట ను న్న పలు అభివృద్ధి పనుల కు నాయకులు భూమిపూజ చేసి పనులు విజయవంతంగా పూర్తికావాల ని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని శివాలయాన్ని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని ఇప్పటినుంచే జాగ్రత్తలు పాటిస్తూ నీటిని వృథా చేయకుండా పొదు పుగా వినియో గించుకో వాలని సూచించారు. నీటి ప్రాధా న్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి,



భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా బాధ్యతగా వ్యవహరించా లని కోరారు. నీటి వనరుల సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం చర్య లు చేపడుతోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతని స్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదు పాయాల కల్పనకు కృషి చే యడం ముఖ్య మని నాయ కులు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్, ఫ్రాంటల్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ ధేరా కృష్ణరెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్య క్షులు తొడసం దౌలత్ రావు, మాజీ పి ఏసి ఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అంకత్ రవి, ఉప సర్పంచ్ సాయి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బద్దం నర్సింహా రెడ్డి, అలెటీ నారాయణ రెడ్డి, దుబార్ పేట్ సర్పంచ్ విట్టల్, ధరంపురి సర్పంచ్, మేడి గూడా సర్పంచ్, రాజు గౌడ్, అంగుర్ల నాగన్న, బొల్లి చిన్న అన్న, సంటెన్న, గ్రామ పెద్దలు, ప్రజలు కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజురలో వైభవంగా బతుకమ్మ సంబరాలు!

--తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వగ్రామమైన నేరడిగొండ మండలంలోని రాజురలో బతు కమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. గ్రామమంతా పండుగ శోభను సంతరించుకోగా, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఎంపీ గోడం నగేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన సంఘాలు





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ కి యు వజన సంఘాల జిల్లా అధ్య క్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ వైస్ చైర్మ న్ బాలశంకర్ కృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తన క్యాంపు కా ర్యాలయంలో యువజన సంఘాల సభ్యులతో కలిసి ఎంపీని మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువాతో సత్కరించి, మిఠాయి లు అందజేసి, గౌతమ బుద్ధుని ప్రతిమను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ రెడ్ క్రాస్, యువజన సంఘాల జిల్లా బాద్యులు బండారి కృష్ణ, ఎ.వెంకన్న, ఎల్మల్ సచిన్, నెట్టడి నగేష్, పెందేనా శ్రీనివాస్, అర్ఫాత్ ఖాన్, మాసూద్, ఉత్తర్వార్ రా జేశ్వర్, ఓటర్కర్ లక్ష్మీనా రాయణ, పసుపుల రాజు, కారడ్డే రాజులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గోడం నగేష్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు మరింత సేవ లందించాలని భగవంతుడి ని ప్రార్థించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు







క్వింటాల్‌కు రూ.9,260 వర కు ధర

జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లు లు, 18 కొనుగోలు కేంద్రాలు

తేమ శాతం విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకో వాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా కొను గో లు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతు లు నాణ్యమైన పత్తిని మా ర్కెట్‌కు తీసుకువచ్చి మద్ద తు ధరతో పాటు మెరుగైన ధర పొందేలా చర్యలు తీసు కున్నామని పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కె ట్ యార్డులో నిర్వహించిన పత్తి కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి తేమ శాతం పరీక్ష, తూకం ప్రక్రియను పరిశీలించి రైతులకు అందుతున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లులు, 18 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,669 కాగా, జిల్లాలో ప్రైవేటు వ్యాపారులు ప్రస్తుతం రూ.9,260 వరకు ధర చెల్లిస్తూ పత్తిని కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోనే ఆదిలాబాద్‌లో అత్యధిక ధర లభించడం రైతులకు ప్రయోజనకరమైన విషయమన్నారు.పత్తిలో తేమ శాతం అధికంగా ఉండకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పత్తిని పూర్తిగా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావడం ద్వారా నాణ్యతను కాపాడుకోవడంతో పాటు మెరుగైన ధర పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో తేమ శాతం పరీక్షించే యంత్రాల వినియోగంపై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించినట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని యంత్రాల ద్వారా పారదర్శకంగా పరీక్షించి, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు.రైతుల సౌకర్యార్థం మార్కెట్‌యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, డిస్నే బోర్డులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు వేచి ఉండే సమయం తగ్గేలా తూకం, తేమ పరీక్ష, కొనుగోలు తదితర ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల కోసం 'రూపాయికే భోజనం' పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతు ప్రతినిధులతో స్థానిక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.రానున్న రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పంట వ్యర్థాలను కాల్చవద్దని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు దెబ్బతినడంతో పాటు భూసారం, నేలలో తేమ తగ్గే అవకాశం ఉందన్నారు. పంట అవశేషాలను భూమిలోనే కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పంట వ్యర్థాలను పశుగ్రాసంగా ఉపయోగించుకోవడం ద్వారా పశువులకు మేత కొరతను నివారించవచ్చన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఆదిలాబాద్‌లో పత్తికి క్వింటాల్‌కు రూ.9,260 వరకు ధర లభించడం రైతులకు శుభపరిణామమన్నారు. జమ్మికుంటలో రూ.9,250, వరంగల్‌లో రూ.9,110 ధరలు నమోదయ్యాయని తెలిపారు. పత్తి వాహనాలు రాంపూర్, బైపాస్ మార్గం మీదుగా మార్కెట్‌యార్డుకు చేరుకోవాలని, తూకం పూర్తయిన వెంటనే పట్టీ తీసుకోవాలని రైతులకు సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, పత్తికి రూ.9,260 వరకు ధర లభించడం రైతులకు సంతోషకరమైన విషయమన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుని పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, జిల్లత మార్కెటింగ్ అధికారి గజానన్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు,మ రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధి కారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్ భూముల వివరాలను భూ భారతి పోర్టల్ లో పొందుపరచాలి

సి.సి.ఎల్.ఎ. కమిషనర్ లోకేష్

ఆసిఫాబాద్ అక్టోబర్ 22,ప్రజా జ్యోతి రాష్ట్రంలోని భూదాన్ భూముల వివరాలను భూభారతి పోర్టల్ లో నమోదు చేయాలని సి.సి.ఎల్.ఎ. కమిషనర్ లోకేష్ అన్నారు. గురువారం హైదరాబాద్ లోని సి.సి.ఎల్.ఎ. కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో భూదాన్ భూముల వివరాల నమోదు, న్యాయస్థానాలలో పెండింగ్ కేసులు, భూ సేకరణ క్రింద సేకరించిన భూముల వివరాలు భూ భారతి పోర్టల్ లో నమోదు, భూభారతి పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, భూముల రీ సర్వే బృందాల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.ఎల్.ఎ. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూదాన్ భూములు దాదాపు 1 లక్ష 60 వేల ఎకరాలు ఉన్నాయని, వాటి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. న్యాయస్థానాలలో దాదాపు 25 వేల ఎకరాల భూములపై ఉన్న కేసులకు సంబంధించి వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని తెలిపారు. భూ సేకరణ క్రింద సేకరించిన భూములు ఇంకా 90 వేల ఎకరాలను భూభారతిలో నమోదు చేయాలని, ఇంకా సంబంధిత పట్టాదారుల పేరిట ఉందని, వాటిని నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. భూముల రీ-సర్వే కొరకు ప్రతి మండలం నుండి 2 బృందాలను ఏర్పాటు చేసి అవసరమైన రోవర్ లను కొనుగోలు చేయాలని తెలిపారు. భూభారతిలో ఉన్న పెండింగ్ ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూదాన్ భూముల వివరాలు, భూ సమస్యలపై కోర్టులో ఉన్న కేసులకు కౌంటర్ ఫైల్ దాఖలు, భూసేకరణ క్రింద జిల్లాలో సేకరించిన భూములను భూ భారతి పోర్టల్ లో నమోదు, భూ భారతి పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం, భూముల రీ సర్వేకు ప్రతి మండలానికి 2 బృందాల ఏర్పాటు, సర్వేలో ఉపయోగించే రోవర్ల కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి కృషి చేశారని, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ గణపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిశీలన, రీ-సర్వే ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పనుల పురోగతిపై సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. హాజీపూర్ మండల పరిధిలోని వేంపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని గుడిపేట గ్రామ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన వ్యవసాయ మార్కెటింగ్, పత్తి మార్కెటింగ్, మద్దతు ధరలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, పత్తి విక్రయాలు, మద్దతు ధరలకు సంబంధించిన అంశాలపై అవగాహన



కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర మంత్రి పలు సూచనలు చేశారు. రైతులకు ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ సంబంధిత సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు అనంతరం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతులలో నియంత్రిస్తూ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు. సాగు ఖర్చులను తగ్గించి, రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా కృషి చేయవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం, భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల అమలుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు

చెత్తబుట్టలను సద్వినియోగం చేసుకోవాలి.డీఎల్పీవో ఫణీంద్ర



సిరికొండ, అక్టోబరు 22 ప్రజా జ్యోతి) పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని డీఎల్పీవో ఫణీంద్ర అన్నారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చెత్తబుట్టలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో సంతోష్, ఎంపీడీవో రఘువీరారెడ్డి , స్థానిక సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న

నేటి తరానికి ఆయన చరిత్ర స్ఫూర్తిదాయకం: అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి పెత్తందారుల అన్యాయాలను ఎదిరించి, పేదల ఆకలి తీర్చి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు ఆయన కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ.. బహుజనుల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. సమాజంలో అన్యాయాలను ఎదిరిస్తూ, పేదలకు అండగా నిలిచిన ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, సీపీఓ గురువయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపునకు ఇంటింటి సర్వే కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలోని కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపునకు ఇంటింటి సర్వే కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మికంగా గురువారం సందర్శించారు . ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సూపర్వైజర్లతో ఆరోగ్య కార్యక్రమాల పైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష చేయడం జరిగినది ముఖ్యంగా ఈ రోజు నుండి జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సర్వే కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిని గుర్తించడం ఈ నెల 22 నుంచి నవంబర్ 4 వరకు ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్తల ద్వారా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు సుమారు 8 లక్షల జనాభా కు రెండు లక్షల 12 వేల ఇండ్లు ఇంటింటి సర్వే కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటింటి సర్వేలో జిల్లాలోని 650 టీముల ద్వారా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి స్పర్శ లేని మచ్చలు ఉన్న ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని బౌల్ ఔషధ చికిత్స ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని, రోగులు పూర్తిగా సామాజిక జీవితం గడపవచ్చునని ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా చికిత్స అందించిన తో అంగవైకల్యం రాకుండా చర్యలు తీసుకొనవచ్చన్నారు. కావున ప్రజలందరూ అవకాశాన్ని



వినియోగించుకోగలరని వైద్య సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు . జిల్లా మాస్ మీడియా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు క్షయ వ్యాధి నియంత్రణ వ్యాధిగ్రస్తులను గుర్తించడం మందులు అందజేయడం అసంక్రమణ వ్యాధులు బిపి షుగర్ గుర్తించి మందులు అవగాహన ప్రతి రోగుల వివరములను పోర్టల్ లో నమోదు చేయడం చేయాలని, అదేవిధంగా ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ సర్పంచులు సిబ్బంది సహకారంతో కీటక చరిత్ర వ్యాధులు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ లాంటివి ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత వారానికి ఒకసారి డ్రైడే పాటించడము చేయాలని ఆదేశించారు. సుప్రవైజర్లు ఉపకేంద్రములను సందర్శించి ఉప కేంద్రాల పరిధిలోని



సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను అవగాహన కలిగించాలని, అదేవిధంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ టీకాలు ప్రసవాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అసంక్రమణ వ్యాధులు సంక్రమణ వ్యాధులు క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమాలు పైన దృష్టి పెట్టాలని సమన్వయంతో పని చేస్తూ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుప్రవైజర్లు రఘుపతి పద్మ ఆరోగ్య సిబ్బంది నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐఇసి సక్రమంగా ఉంచడం పైన అవగాహన కలిగించడం పైన సంతృప్తి వ్యక్తం చేశారు.

మంచిర్యాల నియోజకవర్గంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని బీజేపీ డిమాండ్

కస్తూరి నాగరాజు, కార్పొరేటర్ బీజేపీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల నియోజక వర్గంలో శాంతిభద్రతలను పరిరక్షించాలని కార్పొరేటర్ బీజేపీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి నాగరాజు డిమాండ్ చేశారు.మంచిర్యాల నియోజకవర్గంలో పెరుగుతున్న గ్యాంగ్ గొడవలు, బహిరంగ దాడులు, మత్తుపదార్థాల వినియోగం ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజలకు భద్రత కల్పించాలన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న గ్యాంగ్ గొడవలు, బహిరంగ దాడులు, యువతలో మత్తుపదార్థాల వినియోగానికి సంబంధించిన ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయిని, ఈ పరిణామాల వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై భయాందోళనలకు గురవుతున్నారని నాగరాజు అన్నారు. స్థానికంగా కొనసాగుతున్న ఆధిపత్య పోరాటాల్లో యువకులను ఉపయోగించుకుంటూ, వారి జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయిని, మత్తుపదార్థాల బారిన పడుతున్న యువతను గొడవలు, దాడులకు ప్రేరేపిస్తున్నారనే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యువత భవిష్యత్తును కాపాడటంతో పాటు మత్తుపదార్థాల సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచిర్యాలలో తరచూ చోటుచేసుకుంటున్న గొడవలు, దాడుల కారణంగా ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోం దని, శాంతిభద్రతలపై నెలకొన్న భయాలు వ్యాపార వాతావరణాన్ని, పెట్టుబడుల అవకాశాలను కూడా ప్రభావితం చేసే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి, వ్యాపారులు నిర్భయంగా తమ కార్యకలాపాలు కొనసాగించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలపై నిరసనలు చేపట్టే సందర్భాల్లో పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి రాజకీయ నాయకులను నియంత్రిస్తున్న పోలీసులు, అదే స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోందని అన్నారు. ఈ అంశంపై పోలీసు ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పరిస్కారం చుపలన్నారు.



ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 మెడికల్ ఆఫీసర్, 1 ఫార్మసిస్ట్, 1 సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1 యోగ ప్రొఫెషనల్, 3 మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, ఫార్మసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా–డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలన్నారు. సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సైకిల్ / మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో, ఇతర అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అర్హత పరీక్షలో మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, మెరిట్ లిస్ట్ వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 28 న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

తాగునీటి ఎద్దడి, విద్యుత్ సమస్యల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి



రాబోయే ఆరు నెలలు అప్ర మత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) ఎల్‌నినో ప్రభావం, వర్షాభా వ పరిస్థితుల నేపథ్యంలో రాబోయే ఆరు నెలల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుం డా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల అధికారులు, మున్సిపల్ అధికారులతో జాయింట్ వీడి యోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, రాబోయే ఆరు నెలలు అత్యంత కీలకమైనవని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కల గకుండా అన్ని శాఖల అధి కారులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీటి వృథా జర గకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిబంధ నల ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మే రకు విద్యుత్ సమస్యలు త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికతో వ్యవ హరించాలని, ప్రజలు కూడా విద్యుత్‌ను పొదుపుగా, అవసరమైనం త మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ఆదిలాబాద్ మున్సిపల్ కా ర్యాలయం నుంచి మున్సిప ల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నా రు. ఆదిలాబాద్ పట్టణం లో తాగునీటి సమస్య తలెత్త కుండా అదనంగా ఆరు ట్యాంకర్లను ఏర్పాటు చేయ నున్నట్లు మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష సతీ ష్ తెలిపారు. పట్టణంలోని అన్ని వాటర్ ప్లాంట్లు, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు రెస్టారెంట్లు , హోటల్లు, షాపింగ్ మాల్ ఫంక్షన్ హాల్‌లో నీటిని బాధ్యతాయుతంగా వినియో గించాలని సూచించారు. అధికంగా తాగునీటిని వినియోగించే సంస్థలు, కేంద్రాలు తప్పనిసరి గా ఇంకుడు గుంతలు నిర్మించుకో వాలని, ఇందుకు సంబంధించి నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరానికి మించి నీటిని విని యోగించకుండా ప్రతి ఒక్క రూ బాధ్యతగా వ్యవహరిం చాలని, ప్రజలు అవసరమై న నీటిని వాడుకొని నీటిని వృధా చేయకుండా ఉండాలని, ఒకవేళ వృధా చేసినట్ల యితే భారీ మొత్తంలో పెనాల్టీలు కూడా వేయడం జరు గుతుందని తెలిపారు. నీటి వృథాను అరికట్టేందుకు ప్ర జలు మున్సిపల్ అధికారు లకు సహకరించాలని చైర్ పర్సన్ కోరారు. రాబోయే వేసవి పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగ కుండా మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ శా ఖల అధికారులు, అన్ని మండలాల ఎంపీడీఓలు, జిల్లా అదనపు కలెక్టర్ తది తరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సన్ షైన్ డే కేర్ సెంటర్ కు గోడ గడియారము బహుకరణ



మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల కాలేజి రోడ్డు లో గల సీనియర్ సిటిజన్స్ సన్ షైన్ డే కేర్ సెంటర్ కు గుండేటి రాజేందర్ వారి మాతృ మూర్తి కీ. శే. శ్రీమతి ప్రమీల జ్ఞాపకర్థం పెద్ద గోడ గడియారము సమర్పించారు. సన్ షైన్ డే కేర్ సెంటర్ అధ్యక్షులు సైండ్ల మొండయ్య, కార్యదర్శి కే ఎం ఎస్ రెడ్డి లు డాన్ని స్వీకరించారు .ఈ కార్యక్రమములో కోశాధికారి రామయ్య సభ్యులు ఆడెపు శంకరయ్య, హన్మాంతారావు, రాజి రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలులో రాష్ట్రంలోనే ఆదిలాబాద్‌కు అత్యధిక ధర రూ.9,260 లు

రైతులకు ఇబ్బందులు కల గకుండా అధికారుల ముం దస్తు చర్యలు అభినందనీ యం

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభ మైన సందర్భంగా, రాష్ట్రంలోనే అత్యధికంగా క్వింటాల్ పత్తికి రూ.9,260 ధర పలకడం సంతోషకరమని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా జిల్లా అధికారులు, మార్కెట్ కమిటీ ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయ మనిఆమె అన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర లభించడం ఆనంద కరమైన విషయమని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ, పత్తి కొనుగో ళ్లు సజావుగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయడం అభినందనీ యమన్నా రు.రైతులు తమ పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువ చ్చి, ప్రభుత్వం, మార్కెట్ అధికారులు కల్పిస్తున్న కొను గోలు సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డు సమీపంలో రోడ్డు మరమ్మతు పనులు జరుగు తున్నందున రైతులు రాకపో కల సమయంలో ఇబ్బందులు పడకుండా రాంపూర్ వై పు బైపాస్ రహదారి ద్వారా మార్కెట్ యార్డుకు చేరుకో వాలని కోరారు. రైతులకు అవసరమైన సౌకర్యా లు కల్పిస్తూ, పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందు లు లేకుండా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకో వాలని ఆమె సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభు త్వం, జిల్లా యంత్రాంగం, మార్కెట్ కమిటీ సమన్వ యంతో పనిచేస్తూ రైతులకు అండగా నిలవడం అభినం దనీయమని మున్సిపల్ చై ర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పేర్కొన్నారు.

ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం

సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని అధిగ మించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశంఉన్నం దున, ప్రజాప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా పిలుపు నిచ్చారు. గురువారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఎల్ నినో పరిస్థి తులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, కార్యాచరణపై గూ గుల్ మీట్ ద్వారా ఆయన ఉన్నత స్థాయి సమీక్షా స మావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పనిచేసి ఎల్ నినో పరిస్థితులను అ ధిగమించాలని పిలుపుని చ్చారు. ప్రస్తుతం జిల్లాలో క రువు పరిస్థితులు నెలకొని ఉండగా, సాధారణ వర్షపా తం కంటే 35 శాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఏ మండలాల్లో కరువు ప్రక టించాలనే దానిపై ప్రభుత్వా నికి సమగ్ర నివేదికలు పం పించామని, కేబినెట్ తీసు కునే నిర్ణయం ఆధారంగా త గిన సహాయక చర్యలు అమలవుతాయని తెలిపారు. కరువు సమయంలో మను షులు గానీ, పశువులు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణాలు కోల్పోకూడదని, ప్రాణ నష్టం జరగకుండా చూసే బా ధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. రైతులు తీవ్ర ఇబ్బందులతో తీవ్ర నిర్ణయాలు వైపు వెళ్లకుండా సర్పం చులు, అధికారులు వారిని అప్రమత్తం చేసి తగిన కౌన్సె లింగ్ ఇవ్వాలని ఆదేశించా రు. అప్పుల భారంతో లేదా అనారోగ్యంతో బాధపడుతు న్న రైతులకు భరోసా కల్పిం చి, వైద్య ఆరోగ్య శాఖ దారా తగిన సహాయ సహకా రాలు అందించాలని సూ చించారు. పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలే అవశేషాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని స్పష్టం





చేశారు. ఈ అవశేషాలను నేలలో కలిపి మల్చింగ్ చేయడం వల్ల నేలలో తే మ శాతం పెరిగి, తద్వారా శనగ, మినుములు, నువ్వు లు తదితర పంటల దిగుబడి బాగా రావడానికి అవకాశాలు మెరుగవు తాయని తెలిపారు. అంతేకాకుండా పశువుల మేత కోసం సైతం వీటిని సద్వినియోగం చేసు కోవచ్చని పేర్కొన్నారు.ని బంధనలను ఉల్లంఘించి పంట అవశేషాలకు నిప్పు పెడితే గ్రామ పంచాయతీల ద్వారా జరిమానా విధించేలా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.తాగునీటి సరఫరాలో మిషన్ భగీరథ లీకేజీలను గుర్తించి తక్షణ మే సరిచేయాలని, ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించే ప్రాంతాలను ముందుగా గు ర్తించి ప్రణాళిక సిద్ధం చేయా లని అధికారులను ఆదేశిం చారు. మారుమూల ఆవా సాలు, గుట్ట ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నా రు. ప్రతి గ్రామంలో కనీసం 60 నుంచి 70 మంది కూలీలతో ఉపాధి హామీ పనులను వే గవంతం చేయాలని తెలిపా రు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందు బాటులో లేని చోట సీనియ ర్ మేట్లను నియమిం చి ఉపాధి కల్పించాలని, రికార్డు లను ఎక్కడా ఆలస్యం చే యకుండా ఎంబీ రికార్డు, ఈసీ ప్రక్రియలను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సాత్నాల, మ త్తడి వాగు, బజార్ హత్నూ ర్ తదితర ప్రాంతాల్లోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నీటి సంరక్షణలో భాగంగా ప్ర తి గ్రామంలో ఉన్న ఆర్వో ప్లాంట్ల దగ్గర వృథాగా పో యే నీటిని అరికట్టేందుకు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు లేదా ఇంకుడు గుంతలు ని ర్మించాలని స్పష్టం చేశారు. ఇష్టానుసారంగా మోటార్లు ఆన్ చేసి నీటిని వృథా చేయకుండా, అవసరమైన మేరకే విద్యుత్, నీటిని వినియోగించుకో వాలని సూచించారు. బోథ్, ఇచ్చోడ, ఉట్నూర్ వంటి మండలాల్లో పీఎం సూర్యఘర్ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటే పూర్తి ఫైనాన్సింగ్ తో పాటు సబ్సిడీ సైతం వస్తుందని, దీని ద్వారా విద్యుత్ ఆదా చేసుకోవచ్చని తెలిపారు.?ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, డీఏఓ రవీందర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ చంద్ర మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డీపీఓ రమేశ్, డీవీఏహెచ్ఓ రామారావు, డీడీ గ్రౌండ్ వాటర్ సతీష్, ఈఈ ఇరిగేషన్, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సుభాష్, డీఎంహెచ్ఓ సాధన, మండలాల ప్రత్యేక అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యా చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తా

స్వేరో జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేష్, దుర్గం రవి

సామాజిక సమానత్వం, యువత అభ్యున్నతికి కృషి

గ్రామస్థాయి వరకు స్వేరో ఉద్యమ విస్తరణకు ప్రాధాన్యం

నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ఆసిఫాబాద్ , అక్టోబర్ 22 ప్రజా జ్యోతి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యా చైతన్యం, సామాజిక సమానత్వం, యువత అభ్యున్నతే లక్ష్యంగా స్వేరో ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని నూతన జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణపల్లి సురేష్ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రాణహిత నిలయంలో నిర్వహించిన సమావేశంలో స్వేరో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేష్, దుర్గం రవి, గౌరవ అధ్యక్షుడిగా దొంగ్రే సురేష్, ప్రధాన కార్యదర్శిగా గోలేటి నాగేష్‌ను ఎంపిక చేశారు. సోషల్ మీడియా ఇన్‌చార్జిగా దుర్గం సాయి కృష్ణకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా కృష్ణపల్లి సురేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. సరైన మార్గదర్శకత్వం అందక వెనుకబడుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, యువతలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించే కార్యక్రమాలు



చేపడతామని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు లభించేలా సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు స్వేరో ఉద్యమ ఆశయాలను చేరవేస్తూ విద్య ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. సంఘ సభ్యుల సమన్వయంతో విద్యార్థులు, యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని చెప్పారు.తన ఎంపిక సందర్భంగా అభినందనలు తెలిపిన నాయకులు, సంఘ సభ్యులకు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు.

తిర్యాణి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి తిర్యాణి ఆకాంక్షిత మండలంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి హోలిస్టిక్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, రహదారులు, ఉపాధి, పోషకాహారం వంటి రంగాల్లో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.గురువారం తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థిక సహకారంతో సీవైడీవో సంస్థ అమలు చేస్తున్న హోలిస్టిక్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అవసరాలను గుర్తించి, సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగాపూర్, సిర్పూర్ (యు) మండలాల్లో నూ అభివృద్ధిపై దృష్టి సారించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.అనంతరం దుగ్గాపూర్ శివారులో భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దుగ్గాపూర్--గోయగాం గ్రామాల మధ్య వర్షాలకు దెబ్బతిన్న లోలెవల్ వంతెనను పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నగేష్, హెచ్‌డీఎఫ్‌సీ రీజనల్ హెడ్ వెంకటేష్ చల్లా, జోనల్ హెడ్ జోష్ స్టీఫెన్, సీవైడీవో జాయింట్ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు, అధికారులు, సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం



సంఘాలు వేరైనా.. నినాదం ఒక్కటే కావాలి
బీసీల ఓట్లు బీసీలకే.. రాజకీయ చైతన్యంతో ముందుకు సాగాలి
పూలే ఆశయస్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలి
విభజన రాజకీయాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండాలి
బీసీ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సంఘం సూర్యారావు

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి):
బీసీలంతా సంఘటితమై రాజకీయంగా ఎదిగినప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సంఘం సూర్యారావు అన్నారు. కుల సంఘాలుగా విడిపోయినా బీసీల లక్ష్యం ఒక్కటే కావాలని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల విభజన రాజకీయాలకు తావివ్వకుండా బీసీలు తమ బలాన్ని, నాయకత్వాన్ని చాటాలని స్పష్టం చేశారు. మంచిర్యాలలోని ఎం. కన్వెన్షన్ హాల్‌లో బీసీ సమాజ్, బీసీ టైమ్స్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బీసీ అలయ్ బలయ్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐక్యతే బీసీలకు బలం బీసీల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సంఘం సూర్యారావు సూచించారు. బీసీలు రాజకీయంగా చైతన్యవంతులై, రాబోయే ఎన్నికల్లో తమ హక్కులు, ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఇతరుల రాజకీయ ప్రయోజనాలకు బలికాకుండా, తమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణులను ఎదుర్కొని సమాన అవకాశాలను సాధించగలరన్నారు. రాజకీయ భాగస్వామ్యం పెరగాలి బీసీ సమాజం కేవలం ఓటు బ్యాంకుగా మిగిలిపోకుండా పాలనలో భాగస్వామ్యం సాధించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. బీసీల జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం, హక్కుల సాధన కోసం సంఘాల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడం తోపాటు బీసీల సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. అలయ్ బలయ్ వంటి కార్యక్రమాలు వివిధ సంఘాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి పరస్పర ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు. దసరా పండుగ అనంతరం సంప్రదాయంగా నిర్వహించే అలయ్ బలయ్ వేడుకలను ఈసారి ఉత్సాహంగా నిర్వహించారు. బీసీ సంఘాల నాయకులు, సామాజిక సేవకులు, యువజన నాయ కులు పాల్గొని ఐక్యత, హక్కుల సాధన, రాజకీయ భాగస్వామ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమాన్నీ నిర్వహించిన నరేడ్ల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు,నారగోని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రెంట్ చైర్మన్, దేవి పొట్లూరి ఓబీసీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ మహిళా , పల్లె భూమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కర్రే లచ్చన్న బీసీ అధ్యక్షులు, బండి సదానందం యాదవ సంఘం అధ్యక్షులు, బొడ్డు శంకర్ పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు, అతి సరోజ పెరక సంఘ మహిళా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు, మహిళా కార్పొరేటర్ పెట్టాం స్వరూప, తోట శ్రీనివాస్ ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షుడు, కుమ్మరి సంఘ జిల్లా అధ్యక్షుడు తిరుపతి. మేరా సంఘం పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ. బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ మనోహర్ లు పాల్గొన్నారు.

బెజ్జూర్ నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీసు నడపాలని డిమాండ్....



బెజ్జూర్:అక్టోబర్22 (ప్రజా జ్యోతి):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం నుంచి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సర్వీసు నడపాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెజ్జూర్ మండలం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.హైదరాబాద్‌కు వెళ్లాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్లి బస్సులు మారాల్సి వస్తోందని, దీంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెజ్జూర్ నుంచి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సర్వీసు అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.సంబంధిత ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సర్వీసు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

సింగరేణి డైరెక్టర్ (డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు



మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): రక్షణతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి డైరెక్టర్ (డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో గురువారం సింగరేణి డైరెక్టర్ (డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)పర్యటించారు. శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ తో కలిసి ఎస్సార్పీ ఓసీ ఉత్పత్తి, ఉత్పాదకత తీరుతెన్నులను పరిశీలించారు. పని ప్రదేశాలను సందర్శించి రోజువారీ ఉత్పత్తి తీరు తెన్నులు తెలుసుకున్నారు . సంస్థ నిర్దేశిత లక్ష్య సాధనకు అనుగుణంగా ఉత్పత్తి సాధనతో పాటు ఏరియా టార్గెట్ సాధనకు ఓసీ అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా రక్షణతో ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలని కోరారు. ఎస్అర్పి ఓసిపి కార్యకలాపాలకోసం నూతనంగా కేటాయించిన 6.5 టన్ లోడర్ ను హెమ్ సెక్షన్లో లో జీఎం మునిగంటి శ్రీనివాస్ తో కలిసి పూజ నిర్వహించి ప్రారంభించారు. యంత్రాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి ఎచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ .శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ ఎస్ సురేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, సీనియర్ సర్వేయర్ సంపత్ రెడ్డి, ఏరియా క్వాలిటీ మేనేజర్ శ్రీధర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మునితో పవర్ ప్లాంట్‌కే ముప్పా

ఒప్పందాల వెనుక అసలు కథేమిటి
స్థానికులకు అన్యాయమంటూ ఆరోపణలు
ఉన్నతాధికారులు స్పందించేనా ?

జైపూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి జైపూర్: సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిధిలో ఓ సంస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి వ్యవహారశైలి, స్థానికంగా కుదిరినట్లు ప్రచారం జరుగుతున్న ఒప్పందం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకుని అధిక లాభాలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు పనుల కోసం ఇతర ప్రాంతాల వారిని తీసుకుంటూ, వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ప్రచారం కూడా ఈ వ్యవహారాన్ని మరింత వివాదాస్పదంగా మారుస్తోంది.

ఒప్పందం వెనుక మతలబేంటి?

పవర్ ప్లాంట్ పరిధిలోని సంస్థలో ప్రత్యేక అధికారిగా ఉన్న వ్యక్తి, మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తితో ఒప్పందం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఒప్పందం వెనుక ఉన్న అసలు ఉద్దేశమేమిటి సంస్థకు ప్రయోజనం కలిగించేందుకా లేక కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసమా అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఒప్పందం ఏ నిబంధనల ప్రకారం జరిగింది, పనుల కేటాయింపులో ఎలాంటి విధానం అనుసరిస్తున్నారు అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

స్థానికులకు మొండిచేయి

పవర్ ప్లాంట్ పరిసర గ్రామాల ప్రజలు ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తుంటే, ఇతర ప్రాంతాల వారికి పనులు అప్పగిస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల్లో అసంతృప్తికి కారణమవుతున్నాయి. స్థానికంగా అర్హులైన వారికి అవకాశం కల్పించకుండా పక్కన పెడుతున్నారన్న ప్రచారం నేపథ్యంలో పనుల కేటాయింపుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంస్థలో పనులు కల్పించే విధానం పారదర్శకంగా ఉందా అర్హతలకు ప్రాధాన్యత ఇస్తున్నారా అన్నది సంబంధిత యాజమాన్యం స్పష్టం చేయాల్సి ఉంది.

వసూళ్ల ఆరోపణలపై విచారణ ఏదీ

పనుల కోసం వచ్చే వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఈ వ్యవహారంలో మరో కీలక అంశంగా మారాయి. ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి వివరాలు, ఆధారాలు ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. అయినప్పటికీ ఇలాంటి ప్రచారం రావడం సంస్థలో పనుల కేటాయింపు, నియామకాల ప్రక్రియపై అనుమానాలు కలిగిస్తోంది. ఉన్నతాధికారులు విచారణ జరిపి



వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

అధికార పార్టీ నాయకులనూ పక్కన పెడుతున్నారా?

అధికార పార్టీలోని స్థానిక నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర ప్రాంతాల వారికి అవకాశాలు కల్పిస్తున్నారన్న ఆరోపణలు కూడా చర్చకు వస్తున్నాయి. ఈ పరిణామాలపై కొందరు నాయకులు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. స్థానికుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే వివాదం మరింత ముదిరే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సంస్థలో పనుల కేటాయింపు రాజకీయ ఒత్తిళ్లకు కాకుండా నిబంధనలు, అర్హతలు, పారదర్శకత ఆధారంగా జరగాల్సిన అవసరం ఉంది.

మండలంలో పట్టించుకునే వారేరీ

ఈ వ్యవహారంపై స్థానికంగా చర్చ జరుగుతున్నప్పటికీ, ఆరోపణలపై స్పష్టత తీసుకొచ్చే చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత సంస్థ యాజమాన్యం ఒప్పంద పత్రాలు, పనుల కేటాయింపు వివరాలు, నియామకాల ప్రక్రియను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. నిరాధార ప్రచారమైతే దానిపైనా స్పష్టత ఇవ్వాలి.

మునికే ముప్పా.. పవర్ ప్లాంట్‌కే ముప్పా

ఓ వ్యక్తి చుట్టూ మొదలైనట్లు చెబుతున్న ఈ వివాదం చివరకు ఎటువైపు దారితీస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆరోపణలు నిజమైతే సంబంధిత వ్యక్తులకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. మరోవైపు, ఈ వ్యవహారంపై సకాలంలో స్పందించకపోతే సంస్థ ప్రతిష్ఠపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ఉన్నతాధికారులు స్పందించి ఒప్పందాల వెనుక ఉన్న వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉంది.మునితో మొదలైన వ్యవహారం చివరకు పవర్ ప్లాంట్‌కే ముప్పుగా మారుతుందా లేక విచారణతో వివాదానికి తెరపడుతుందా అన్నది వేచి చూడాలి.

బొగ్గు కార్మికుల పీఎఫ్-పెన్షన్ క్లెయిమ్‌ల విషయంలో ఎలాంటి జాప్యం ఉండదు

కమిషనర్ డాక్టర్ గోపాల్ సింగ్

ఆదేశాలు జారీ

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): బొగ్గు కార్మికుల పీఎఫ్-పెన్షన్ క్లెయిమ్‌ల విషయంలో ఎలాంటి జాప్యం ఉండదని కమిషనర్ డాక్టర్ గోపాల్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ గౌరవ కమిషనర్ డాక్టర్ గోపాల్ సింగ్ అసన్‌సోల్‌లోని ప్రాంతీయ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన కార్యాలయ పనితీరును కూలంకషంగా సమీక్షించి, అధికారులు మరియు సిబ్బందితో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, బొగ్గు కార్మికులు, వారి కుటుంబాలకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) పెన్షన్ క్లెయిమ్‌లను నిర్దేశిత కాలపరిమితిలోగా వేగంగా పరిష్కరించేందుకు కమిషనర్ డాక్టర్ గోపాల్ సింగ్ స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. అధికారులందరికీ, ఉద్యోగులందరికీ



మార్గనిర్దేశం చేసి, పూర్తి అంకితభావంతో, నిజాయితీతో తమ విధులను నిర్వర్తించేలా వారిని ఆయన ప్రేరేపించారు.బొగ్గు గనుల కార్మికులకు, పెన్షనర్లకు పారదర్శకమైన, సకాల సేవలను అందించడమే కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ యొక్క ప్రధాన ప్రాధాన్యత అని ఆయన నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా రీజినల్ కమిషనర్-1 అజయ్ కుమార్ సింగ్, రీజినల్ కమిషనర్-1 ఎన్. కె. మిశ్రా, రీజినల్ కమిషనర్ ఎ. వై. భరత్ కుమార్, పంకజ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్ కుమార్ లు ప్రత్యేకంగా హాజరయ్యారు.కమిషనర్ ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, క్లెయిమ్‌ల సకాల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని సీనియర్ అధికారులు ఆయనకు హామీ ఇచ్చారు.

నేడు టేకు కలప బహిరంగ వేలం



జన్నారం,అక్టోబర్22 (ప్రజాజ్యోతి): జన్నారం ప్రభుత్వ కలప డిపోలో నేడు టేకు కలప బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ వేలంలో టేకు మరియు టేకుయేతర (గ్రెరి) కలప లాట్లను బహిరంగంగా వేలం వేయనున్నట్లు తెలిపారు.మన ప్రాంతానికి చెందిన నాణ్యమైన టేకు కలపను తక్కువ ధరలో కొనుగోలు చేసుకునే అరుదైన అవకాశాన్ని నిర్మాణ పనులు, ఫర్నిచర్ తయారీ, కలప ఆధారిత పరిశ్రమల అవసరాలకు కలప కొనుగోలు చేయదలచిన వ్యాపారులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలప వ్యాపారులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొని వేలాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మోటార్ బైక్ అదుపుతప్పి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి ....





తాండూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి తాండూరు మండలం రేచిని గ్రామానికి చెందిన చామంతుల శంకర్ (65) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ప్రమాదవశాత్తు మోటార్ బైక్ పై నుండి పడి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వారి కుమారుడు మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున తన తండ్రి శంకర్ రేచిని గ్రామం నుండి ఐ. బి కి మోటార్ బైక్ స్కూటీ వాహనంపై మటన్ తీసుకురావడానికి వెళ్లడం జరిగిందన్నారు. మటన్ తీసుకొని తిరుగు ప్రయాణంలో మోటార్ బైక్ వాహనం పై వస్తుండగా నగరం మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ఓడ్నాల శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన పొలంలో పడిపోవడం జరిగిందన్నారు. పండుగ నేపథ్యంలో అట్టి పొలం వైపు ఎవరు వెళ్లకపోవడం మా తండ్రి జాల కోసం రెండు రోజుల నుంచి వెతకడం జరుగుతుందని ఈ లోగా పొలం యజమాని గురువారం రోజు తెల్లవారుజామున పంట పొలంలోకి వెళ్లి చూడగా అక్కడ ఉన్న మృతదేహాన్ని చూసి మాకు సమాచారం అందించడం జరిగిందన్నారు . సంఘటన స్థలానికి మా కుటుంబ సభ్యుల ము వెళ్లి చూడగా తమ తండ్రి అని నిర్ధారించడం జరిగిందని వెంటనే పోస్ట్ మాస్టర్ నిమిత్తం బెల్లంపల్లికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ విషయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి పూర్తి వివరాలు తెలుసుకొని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించడం జరిగింది .మృతి చెందిన శంకరకు భార్య రాధమ్మ తో పాటు ఒక కుమారుడు ఉన్నాడు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరాలు ఏర్పాటు చేయాలి..!

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరాలు ఏర్పాటు చేయాలని, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. వృద్ధాప్యం, అనారోగ్యం, ప్రయాణ ఇబ్బందుల కారణంగా చాలామంది రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకులకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించలేకపోతే పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం లేదా అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు . గత సంవత్సరం నవంబర్ మాసంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకై సీఎంపిఎఫ్ అధికారులు శిబిరాలు నిర్వహించారు. లైఫ్ సర్టిఫికెట్ సమస్యను పరిష్కరించేందుకు కొత్తగూడెం, మంచిర్యాల, రామగుండం, గోదావరిఖని, శ్రీరాంపూర్, భూపాలపల్లి,హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాలు సింగరేణి ప్రాంతాల్లో , సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర అధీకృత పెన్షన్ చెల్లింపు బ్యాంకుల సమన్వయంతో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలనిశిబిరాల తేదీలు, ప్రదేశాల వివరాలను ముందుగానే ప్రచారం చేసి, వృద్ధ పెన్షనర్లు సులభంగా తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ చర్యల వల్ల సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతోపాటు, అర్హులైన పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపులు సజావుగా జరిగేందుకు సహాయపడుతుందని తెలిపారు. సీఎంపిఫ్అధికారులు ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి, సింగరేణి యాజమాన్యం కూడా సీపీఆర్ ఎమ్ ఎస్ కార్డు రెన్యూవల్ కొరకు ఇదే శిబిరాల్లో నిర్వహించి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

యువకుడిపై హత్యాయత్నం

నిందితుడి అరెస్ట్



జన్నారం,అక్టోబర్22 (ప్రజాజ్యోతి):జన్నారం మండలంలో యువకుడిపై హత్యాయత్నం కలకలం రేపింది. ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన పోకల వంశీ (19)ని అతని స్నేహితుడైన కామన్‌పల్లి గ్రామానికి చెందిన సాట్ల సాయి శివ (20) ఈ నెల 20వ తేదీ రాత్రి ఫోన్ చేసి బయటకు పిలిచాడు.రాత్రి 11 గంటల సమయంలో దేవునిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో గతంలో ఒక అమ్మాయి విషయంలో జరిగిన వివాదం, తన వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పాడనే కోపంతో సాయి శివ, వంశీతో గొడవప డ్డాడు. బూతులు తిడుతూ చేతులతో కొట్టి, తన వద్ద ఉన్న కీచైన్ కత్తితో వంశీ కడుపు, పక్కటెముకల వద్ద పొడిచి హత్యాయత్నం చేశాడు.తీవ్రంగా గాయపడిన వంశీని స్థానికులు జన్నారంలోని ఆరోగ్య ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితుని తల్లి పోకల కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడు సాట్ల సాయి శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

శారదా దేవి సేవలో కంది శ్రీనివాస రెడ్డి దంపతులు





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి తన సతీమణి కంది మౌన శ్రీని వాస రెడ్డితో కలిసి బేల మం డలంలో పర్యటించారు. మండలంలోని కొబ్బాయి బెదోడ గ్రామం లో నిర్వహించిన పలు శారదా దేవిల నిమజ్జన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మండల నాయ కులు కార్యకర్తలు ప్రజలతో కలిసి పాల్గొన్నారు. అమ్మ వార్లను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం స్థానిక మహిళలు యువతులతో కలిసి ఉత్సాహంగా నృత్యాలు చేసి అలరించారు. పార్టీ శ్రేణులు గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగినేని శాంతన్‌రావు, కొండ గంగాధర్ దర్శనాల అశోక్, విఠల్ రెడ్డి తమ్మల చందు, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, మహమూద్, క్యాతం శివప్రసాద్ రెడ్డి, బేల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పా ల్గొన్నారు.

త్యాగధనులకు కొవ్వొత్తుల నివాళి!

-- ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొత్తి ర్యాలీ



నేరడిగొండ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):దేశం కోసం ప్రాణాలర్పిం చిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ... పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో నేరడిగొండ ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తి ర్యాలీ అత్యంత ఘనంగా నిర్వహించారు. అమరవీరుల ఆత్మశాంతిని కోరుతూ నిర్వహించిన ఈ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని, అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ప్రజల ప్రాణాలను, దేశ రక్షణను కాపాడటం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా అసువులు బాసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) నార్నూర్ ఆస్పిరే షనల్ బ్లాక్ పరిధిలో సమగ్ర అభివృద్ధిని సాధించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ అభివృద్ధి, పురోగతి పై వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీ క్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లాక్ ప రిధిలో నిర్ణయించిన కీలక పనితీరు సూచికల సాధనలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని శాఖల వారీగా కలె క్టర్ క్షుణ్ణంగా సమీ క్షించారు. విద్యా, వైద్యం, పోషకాహారం, వ్యవసాయం, మౌలిక వస తుల రంగాల్లో నిర్దేశిం చుకున్న లక్ష్యాలను శరవే గంగా పూర్తి చేయా లని స్పష్టం చేశారు. పాత ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనాపర మైన ఇబ్బందికర అంశాలను తక్షణమే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని, కొత్తగా మంజూరైన పనులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు సకాలంలో, పారదర్శకంగా అందాలని ఉద్ఘాటించారు. ఇందుకోసం అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బాధ్య తాయుతంగా, జవాబు దారీతనంతో వ్యవహరించి నార్నూర్ బ్లాక్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో ఐటీడీఏ పీఓ మంద మకరంద్, డీఆర్డీఓ రవీం దర్ రాథోడ్, డీఎంహెచ్ఓ సాధన, సంక్షేమ శాఖ అధి కారి మిల్కా తదితర జిల్లా స్థాయి అధికారులు, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు







ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను అ త్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ద్వారకానగర్ రోడ్‌లోని పండుగ సాయన్న విగ్రహానికి, కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో సాయన్న చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎంపీ గోడం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనూష ముఖ్య అతిథులుగా హాజరై నివాళులు అర్పించి స్మరించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రతి జిల్లాలో అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతో షకరమని తెలిపారు. యువకులు, విద్యార్థులు పండుగ సాయన్న జీవిత చరిత్రను తెలుసు కొని, వారి బోధనల ను నిత్య జీవితంలో ఆచరిం చాలని పిలుపుని చ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పండుగ సాయన్న చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్క రూ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. జిల్లాలో బీసీ స్టడీ స ర్కిల్స్ ద్వారా ఎస్సై, కానిస్టే బుల్, ఫౌండేషన్ కోర్సులకు దాదాపు 200 మందికి పైగా యువత కు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, మత్స్యకార సంఘాల నాయ కులు లేవనెత్తిన స్థలాలు, షెడ్లు, మత్స్యకార సొసైటీల సమస్యలు, చెరువులు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యలను సంబంధిత డిపార్ట్ మెంట్ల వారీగా సమీక్షించి, డీఎస్సీడీఓ సహకారంతో త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ చరిత్రలో అణగారిన వర్గాలఅభ్యు న్నతికి, వారి హక్కుల పరిర క్షణకు పాటుపడిన గొప్ప నేత పండుగ సాయన్న అని కొనియాడారు.గతంలో పేద, చిన్న వర్గాల పక్షాన నిలిచి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించిన వారిని కొందరు తీవ్రవాదులుగా ముద్ర వేసేవారని గుర్తుచేశారు. సమాజంలో మార్పు కోసం శ్రమించిన వారి జీవిత చరిత్రలను అధ్యా యనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళితే తగిన గుర్తింపు లభిస్తుం దని తెలిపారు. సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయనను అధికారికంగా గుర్తించడం ఎంతో సంతోష కరమని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి బిసి సంక్షేమ అధికారి సునీత కుమారి, ముది రాజ్ సంఘం అధ్యక్షులు రాములు, రవి, బిసి సంఘాల ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



సోన్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటి అయ్యప్ప ఆల యంగా పేరుగాంచిన ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి నర్సారెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే చిన్న కుమారుడు అర్జున్ జాదవ్ శాస్త్రోక్తంగా అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు తన కుటుంబంతో పాటు బోథ్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ప్రభాకర్ రెడ్డి, శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న జీవితం సమానత్వం, ధైర్యసాహసా లకు ప్రతీక

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

ప్రజల కోసం పోరాడిన మ హనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలి

అదనపు ఎస్పీ పి. మౌనిక



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్ర జావీరుడు పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని అదనపు ఎస్పీ (అ డ్మిన్) పి. మౌనిక ఐపీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉందని, పేదలు, బడు గు బలహీన వర్గాల హక్కు ల కోసం పోరాడిన ప్రజావీ రుడిగా ఆయన ప్రజల మ నసుల్లో నిలిచిపోయారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించడం, ఆత్మగౌరవంతో జీవించడం, అణగారిన వర్గాలకు అండగా నిలవడం వంటి ఆయన జీవితంలోని విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు.సమాజంలో అసమాన తలు తొలగి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం లభిం చినప్పుడే అభివృద్ధి సాధ్య మవుతుందని పేర్కొన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా నిలబడిన మహనీయుల జీ వితాలు యువతకు మార్గ దర్శకంగా నిలుస్తాయని, వారి ఆశయాలను తెలుసు కొనిసామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూ చించారు. పోలీసు శాఖ ప్రజల రక్షణతో పాటు సామాజిక బాధ్యత, మానవీయ విలువలకు ప్రాధాన్యత నిస్తూ పనిచేస్తుందని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. సమా జంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం పెంపొందిం చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో ఏఆర్ డీఎస్పీ కమ తం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, సీఐ నైలు, పోలీసు కార్యాలయం అధికారులు సూపరిండెంట్ సులోచన పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి ఎడీఎంఎస్ సభ్యుల ఆర్థిక చేయూత.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అనూషకు రూ.30 వేల సాయం.

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ఎడీఎంఎస్ నెట్‌వర్క్ బిజినెస్ సభ్యులు చాటిచెప్పారు. గుండె సంబంధిత అనారోగ్యంతో నిర్మల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన అనూషకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. ఎడీఎంఎస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నెట్‌వర్క్ బిజినెస్‌లో పనిచేస్తున్న అనూష కుటుంబానికి ఆర్థిక అండగా నిలవాలని బావించిన ఎడియంఎస్ ఇండియన్ కోర్ కంపెనీ సభ్యులు పి. సతీష్, తన ఆధ్వర్యంలోని బృందం తో మాట్లాడి సభ్యుల సహకారంతో సమకూర్చిన రూ.30 వేల నగదును గురువారం ఆమె ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పి. సతీష్ మాట్లాడుతూ, నెట్‌వర్క్ బిజినెస్‌లో ఆర్థికంగా ఎదగడంతోపాటు ఆపదలో ఉన్న సభ్యులకు కుటుంబం లా అండగా నిలవాలని అన్నారు. ఒకరి కష్టాన్ని అందరూ



పంచుకుంటే ఆ భారం తగ్గుతుందని పేర్కొన్నారు. మానవీయ విలువలను కాపాడుతూ సేవాభావంతో ముందుకు సాగాలని సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు శైలజ రెడ్డి, కె. శేఖర్, రాజేష్, ఎం. రాకేష్, పాదం మౌనిక, కుంట కళావతి, దండ్ల బాలకిషన్, ఎస్. పెద్దయ్య, పి. వెంకటేష్, కామెరా వెంకటస్వామితోపాటు ఎడీఎంఎస్ నెట్‌వర్క్ బిజినెస్‌కు చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకుంటాం
కార్మికుల సమస్యలపై కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలను నిలదీయాలి
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను బలహీనపరిచేలా, ప్రైవేటీకరణ దిశగా నడిపించే ప్రయత్నాలను అడ్డుకుంటామని, కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గోదావరిఖనిలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన సభ విజయవంతమైన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు, సంస్థ పరిరక్షణ, కార్మిక సంఘం బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇటీవల గోదావరిఖనిలో నిర్వహించిన కార్మిక గర్జన సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల నేతలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ చేసిన కృషిని ప్రశంసించారు. సింగరేణిలో టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడటంతోపాటు సంస్థలో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అవకతవకలపై ప్రశ్నించాలని నాయకులకు సూచించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, సంస్థ ఆర్థిక వ్యవహారాలు, సంస్థకు రావాల్సిన నిధుల అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సింగరేణి విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని కూడా ప్రశ్నించాలని, సంస్థ ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్ణయాలపై సమష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సింగరేణి కార్మికుల కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, కారుణ్య నియామకాలు, వైద్య సదుపాయాలు, లాభాల్లో వాటా, కార్మిక కుటుంబాల సంక్షేమానికి చేపట్టిన చర్యలను కార్మికులకు, ప్రజలకు వివరించాలని కేటీఆర్ సూచించారు. గతంలో కార్మికుల ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం చేసిన కృషిని ప్రస్తుత పరిస్థితులతో పోల్చి వివరిస్తూ వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కార్మికులకు రావాల్సిన బోనస్, లాభాల వాటా, ఇతర ఆర్థిక ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, హక్కుల సాధన కోసం ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో కార్మికులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. టీబీజీకేఎస్ కార్మిక సంఘం రానున్న ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ నాయకులు, సంఘం నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో సింగరేణి కార్మికులు, ప్రాంత ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల ఆదరణ పెరుగుతోందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంక్షేమ కార్యక్రమాలను కార్మికులు గుర్తు చేసుకుంటున్నారని కేటీఆర్‌కు వివరించారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, హక్కుల సాధన, టీబీజీకేఎస్ బలోపేతమే లక్ష్యంగా రానున్న రోజుల్లో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. సింగరేణి కార్మికులకు అండగా ఉంటూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని ఎండగడతామని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, పెట్టెం లక్ష్మణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం జన్-మన్, ధర్తీ,ఆబా పథకాల అమలులో అలసత్వం వహిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా
యుద్ధ ప్రాతిపదికన గిరిజన ఆవాసాల్లో మౌలికవసతుల కల్పనకు ఐటీడీఏ పీవో మంద మకరంద్‌తో కలిసి అధి కారులతో సుదీర్ఘ సమీక్ష





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) గిరిజన సంక్షేమం, ఏజెన్సీ ప్రాంతాల సర్వాంగీణ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పీఎం జన్- మన, 'ధర్తీ, ఆబా జనజాతీ య గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' పథకాల పురోగతిపై గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీ ఏ పిఓ మంద మకరంద్‌తో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదూర మారుమూల ఏజె న్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన పీవీటీ జీ తెగల కుటుంబాలకు ప్ర భుత్వ ఫలాలు పూర్తిగా అం దాలనేదే ఈ పథకాల ప్రధాన ఉద్దేశమన్నారు. గిరిజన పల్లెలు, తండాల్లో మౌలిక సదుపా యాల కల్పనకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గిరిజన ఆవాసానికి రోడ్లు, సురక్షిత తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గిరిజన యువతకు నై పుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఐటీ డీఏ పీవో మంద మకరంద్ మాట్లాడుతూఅర్హత కలిగిన ప్రతి గిరిజన కుటుంబానికి పక్కా గృహం, ఆధార్ కార్డు, బీపీఎల్ రేషన్ కార్డు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్, జన్-ధన్ బ్యాంకు ఖాతా వంటి సేవలను వందశాతం పూర్తి స్థాయిలో అందించాలన్నారు. ఈలక్ష్య సాధనకు రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గిరిజన సంక్షేమం, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్ర ణాళికాబద్ధంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ పీఎం ఆ వాస్ ఇళ్లు మంజూరు చే యాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చే యాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట సీనియర్ మేట్లను నియమించి ఉపాధి పనులను పర్యవేక్షించాలన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ సేవలను పీ వీటీజీ హ్యాబిటేషన్లకు సకాలంలో అందించాలని, సికిల్ సెల్ అనీమియా నివారణకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు బ్లడ్ బ్యాంక్ సేవలను మెరుగుపరచాలన్నారు. 198 పీవీటీజీ హ్యా బిటేషన్ల లో మొబైల్ టవర్ల ఏర్పాటు, ఫారెస్ట్ క్లియరెన్స్ పనులపై ప్రత్యేక నివేదిక అందించాలనీ, గ్రామాల్లో విద్యుత్ సరఫరా, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శ కత పాటించాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చి తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను సాధిం చడంలో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటా యని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్డీ ఏ పీడీ రవీందర్ రాథోడ్, హౌసింగ్ పీడీ శంకర్,డీ ఎంహెచ్‌వో సాధన, పంచాయతీ అధికారి రమేష్, వివిధ ఇంజనీరింగ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

కోహెడ : కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధుపుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా అదనపు గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి

పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంపోలీసు అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించి, విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి,సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పోలీసు కార్యాలయాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని బుధవారం జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ విధులను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ఈ గదిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కార్యాలయ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలను అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. విధుల నిర్వహణలో సమన్వయం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవాభావం

జర్నలిస్టుల సంక్షేమానికి అబ్దుల్ రహమాన్ విశేష కృషి

మూడోసారి ఏకగ్రీవ ఎన్నిక.. అబ్దుల్ రహమాన్‌కు ఘన సత్కారం

సాధారణ రిపోర్టర్ నుంచి ఎడిటర్ వరకు.. ప్రస్థానం స్ఫూర్తిదాయకం



ఆసిఫాబాద్, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అబ్దుల్ రహమాన్ చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రహమాన్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ షకిల్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి సాధారణ రిపోర్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన అబ్దుల్ రహమాన్, నేడు 'ఉద్యమ కెరటం' తెలుగు దినపత్రిక ఎడిటర్ స్థాయికి ఎదగడం స్ఫూర్తిదాయకమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. మూడోసారి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జర్నలిస్టుల్లో ఆయనకు ఉన్న ఆదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం అబ్దుల్ రహమాన్‌ను పూలమాల, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రతినిధి అబ్దుల్ జమీల్, సయ్యద్ సోజర్ తదితరులు పాల్గొన్నారు.

మహానగరాల్లో భారీగా పెరుగుతున్న అద్దెలు

హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ ఐటీ, వాణిజ్య మహానగరాలైన హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉద్యోగులు, వలస కుటుంబాలకు అద్దె ఇళ్ల నిర్వహణ ఓ పెద్ద పీడకలగా మారుతోంది. కరోనా అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు తొలగిపోయి, దాదాపు అన్ని ప్రైవేట్, ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ను తప్పనిసరి చేయడంతో ఒక్కసారిగా అద్దె ఇళ్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇదే అవకాశంగా భావించిన ఇంటి యజమానులు అడ్డగోలుగా అద్దెలు పెంచేయడమే కాకుండా, సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో భారీగా నిధులు దండుకుంటున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి ఐటీ కారిడార్లలో సాధారణ ఫ్లాట్లకు కూడా గతంలో కంటే 30 నుంచి 50 శాతం వరకు అద్దెలు పెంచేశారు. ఇక బెంగళూరు పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ రెండు లేదా మూడు నెలల అద్దెను డిపాజిట్‌గా తీసుకోవడానికి బదులుగా, ఏకంగా 6 నుంచి 10 నెలల అద్దెను ముందస్తు అడ్వాన్స్ లేదా సెక్యూరిటీ డిపాజిట్



గా చెల్లించాలని యజమానులు నిబంధనలు విధిస్తున్నారు. ఒక్క ఇల్లు అద్దెకు తీసుకోవాలం టేనే లక్షల్లో అడ్వాన్స్ సొమ్ము సిద్ధం చేసుకోవాల్సి రావడం సగటు మధ్యతరగతి ఐటీ ఉద్యోగి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.కేవలం డిపాజిట్లు మాత్రమే కాకుండా, ఖాళీ చేసి వెళ్లే సమయంలో ఇంటి యజమానులు చేసే మెయింటెనెన్స్ కోతలు, డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వకుండా వేధించే ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. చిన్నచిన్న కారణాలు చూపిస్తూ డిపాజిట్‌లో సగానికి పైగా సొమ్మును కట్ చేసుకోవడం, పెయింటింగ్, గీతలు పడ్డాయంటూ వేలల్లో కోతలు విధించడంపై సోషల్ మీడియా వేదికగా అద్దెదారులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. ప్రభుత్వాలు తగిన అద్దె నియంత్రణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లే యజమానుల రాక్షసానందం, ఏకపక్ష వైఖరి హద్దులు దాటుతోందని వినియోగదారుల హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. ఐటీ ఉద్యోగులు తమ జీతంలో దాదాపు 40 శాతం కేవలం అద్దెలకే వెచ్చించాల్సి వస్తోందని, దీనివల్ల పొదుపు చేసుకునే అవకాశమే లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న అద్దెలు, అన్యాయమైన సెక్యూరిటీ డిపాజిట్ల ధోరణిని అరికట్టేందుకు ఐటీ కారిడార్లలో టెనెన్సీ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని, యజమానులు ఏకపక్షంగా అద్దెలు పెంచకుండా గరిష్ఠ పరిమితి విధించాలని ఐటీ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.